quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 255 | శనివారం, జూన్ 08 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే తెలుగు దినపత్రిక www.quicktodaynews.com

# సమిష్టి నిర్ణయాలతో ముందుకెళ్తాం

### ఆ దిశగానే ఎన్‌డీఏ నిర్ణయాలు
### భారత్ స్ఫూర్తిని నిలిపిన కూటమి ఇది
### ఇది విజయవంతమైన భాగస్వామ్యం
### పేదల సంక్షేమమే మనందరి కర్తవ్యం
### ఎన్‌డీఏ భేటీలో ప్రధాని మోదీ ఉద్ఘాటన



న్యూఢిల్లీ, జూన్7 : ఎన్డీయే అంటేనే సుపరిపాలన. మన కూటమి అసలైన భారత్ స్ఫూర్తిని చాటుతుంది. మనది అత్యంత విజయవంతమైన భాగస్వామ్యం' అని నరేంద్రమోదీ అన్నారు. ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశం దిల్లీలో శుక్రవారం జరిగింది. ఇందులో తమ లోక్‌సభా పక్ష నేతగా మోదీని ఎన్డీయే నేతలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మిత్రపక్షాలకు కృతజ్ఞతలు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే ప్రదర్శనపై హర్షం వ్యక్తం చేశారు. గత 30 ఏళ్లలో ఈ కూటమి దేశాన్ని మూడుసార్లు ఐదేళ్లు పాలించింది. మరోసారి ఐదేళ్ల పాలనకు ప్రజలకు అవకాశమిచ్చారు. దేశం కోసం నిబద్ధత కలిగిన బృందం ఇది. ఎన్డీయే అంటేనే సుపరిపాలన. పేదల సంక్షేమమే మనందరి ప్రథమ కర్తవ్యం. దేశ అభివృద్ధి చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించాం. వికసిత్ భారత్ స్వప్నాన్ని సాకారం చేసి తీరుతాం. మన కూటమి అసలైన భారత్ స్ఫూర్తిని చాటుతుంది. ఎన్నికల ముందు పొత్తు పెట్టుకున్న కూటమి ఇంతగా ఎప్పుడూ విజయవంతం కాలేదు. ప్రభుత్వం ఏర్పాటు కావాలంటే సంఖ్యాబలం అవసరం. దేశాన్ని నడపాలంటే సర్వసమ్మతం కావాలి. కూటమిలో పరస్పర విశ్వాసమే ప్రధానం. అన్ని అంశాల్లో ఏకగ్రీవ నిర్ణయాలే లక్ష్యం' అని మోదీ అన్నారు. ఇక ఔఆం అంటే 'న్యూ ఇండియా, డెవలప్‌డ్ ఇండియా, ఆస్పిరేషనల్ ఇండియా' అని కొత్త అర్థం చెప్పారు. దక్షిణాది ప్రజలు ఎన్డీయేను ఆదరించారు. కర్ణాటక, తెలంగాణలో ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. అతి తక్కువ కాలంలోనే అక్కడి ప్రభుత్వాలు ప్రజల విశ్వాసం కోల్పోయాయి. లోక్‌సభ ఎన్నికల్లో ఆ రాష్ట్రాల్లోని ప్రజలు భాజపాకు అండగా నిలిచారు. తమిళనాడులో సీట్లు గెలవలేకపోయినా ఓట్లు పెరిగాయి. కేరళలోనూ మా కార్యకర్తలు ఎన్నో బలిదానాలు చేశారు. తొలిసారి అక్కడి నుంచి మా ప్రతినిధి సభలో అడుగుపెడుతున్నారు. అరుణాచల్, సిక్కింలో క్లీన్‌స్వీప్ చేశాం. ఏపీ ప్రజలు కూటమికి పెద్ద ఎత్తున మద్దతిచ్చారు. చంద్రబాబుతో కలిసి చారిత్రక విజయాన్ని సొంతం చేసుకున్నాం. ఏపీలో ఇంత భారీ విజయం ప్రజల ఆకాంక్షలను అద్దం పట్టిందని మోదీ కొనియాడారు. ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం సాధించింది. అయినా కూడా విపక్షాలు మన విజయాన్ని తిరస్కరించేందుకు ప్రయత్నించాయి. మనం ఓడిపోయామని చిత్రీకరించాలని చూశాయి. కానీ, మనకు ఓటమి లేదని దేశ ప్రజలకు తెలుసు. ఎన్నికల ముందు ఈవీఎంలను కొందరు సందేహించారు. ఫలితాల తర్వాత అవన్నీ పటాపంచలయ్యాయి. ఇకనైనా విపక్షాలు పార్లమెంట్‌లోకి వచ్చి చర్చల్లో పాల్గొంటాయని భావిస్తున్నానని మోదీ చురకలంటించారు.

## రాష్ట్రపతితో మోదీ భేటీ

### ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతించాలని వినతి
### ఎన్‌డిఎ నేతగా ఎన్నికైనట్లుగా పత్రం అందచేత
### ఆదివారం నాటి ప్రమాణానికి రాష్ట్రపతి ఆమోదం
### ముచ్చటగా మూడోసారి ప్రమాణానికి మోదీ సిద్ధం



## మేడిగడ్డ పనులు వేగవంతం

### యుద్ధ ప్రాతిపదికన పార్వతి బ్యారేజ్ పునరుద్ధరణ పనులు
### ప్రతి పనికి నిర్దిష్ట సమయం నిర్దేశించుకోవాలి
### డ్యామ్ సెఫ్టీ అథారిటీ సూచనల ప్రకారం బ్యారెజ్ పునరుద్ధరణ
### బ్యారేజ్ వల్ల వచ్చే సమస్యల పరిష్కారానికి ప్రతిపాదనలు
### నిర్మాణ సంస్థలకు మంత్రి ఉత్తమ్ కుమార్ ఆదేశం
### అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల పరిశీలన
### 94 వేల కోట్లతో కట్టినా పనికిరాకుండా పోయిందన్న ఉత్తమ్

కరీంనగర్, జూన్7 క్విక్ టుడే : కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బ తిన్న చోట్ల మరమ్మతు పనులను వేగవంతం చేయాలని నిర్మాణ సంస్థలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. ఎన్నికల కోడ్ ముగియడంతో అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల పరిశీలనకు మంత్రి ఉత్తమ్ వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ వల్ల కాళేశ్వరంపై రివ్యూ జరగలేదు. భారాస హయాంలోనే మేడిగడ్డ కుంగింది. రూ.94 వేల కోట్లు అప్పు చేసి కట్టిన ప్రాజెక్టు కుంగిపోతే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దానికి వడ్డీ కట్టాల్సి వస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీని సంప్రదించి పరిశీలన చేయమని కోరాం. నిపుణుల కమిటీ కొన్ని సూచనలు చేసింది. మేడిగడ్డ కుంగిన వెంటనే గేట్లు ఎత్తి ఉంటే ఇంత డ్యామేజీ జరిగేది కాదని తేల్చింది. దెబ్బతిన్న చోట్ల కొన్ని రిపేర్లు చేసి అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల మూడు బ్యారేజీల గేట్లు ఎత్తిపెట్టాలని చెప్పింది. ఆ పనుల పరిశీలన చేయడానికి వచ్చా. మేడిగడ్డ, అన్నారం వద్ద పనులు వేగంగా జరుగుతున్నాయి. సుందిళ్ల బ్యారేజీ పనులు నెమ్మదిగా జరుగుతుండటంతో వేగవంతం చేయాలని చెప్పాం. వర్షాలకు ముందే పనులు పూర్తి కావాలని నిర్మాణ సంస్థలను ఆదేశించాం. తుమ్మడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మిస్తాం అని ఉత్తమ్ చెప్పారు. రిపేర్లు చేసినా బ్యారేజీల గేట్లు ఎత్తాల్సిందే మిగతా 2వ పేజీలో..

## సీడబ్ల్యూసీ భేటీ కోసం ఢిల్లీ వెళ్లిన సిఎం

### రాష్ట్ర వ్యవహారాలపై కాంగ్రెస్ పెద్దలతో సమాలోచన



హైదరాబాద్,జూన్7 క్విక్ టుడే : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిల్లీకి వెళ్లారు. శనివారం దిల్లీలో జరిగే సీడబ్ల్యూసీ సమావేశంలో ఆయన పాల్గొననున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పెద్దలతో సీఎం సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు మంత్రివర్గ విస్తరణ జరగలేదు. తాజాగా లోక్‌సభ ఎన్నికలు ముగియడంతో ఈ అంశంపై చర్చించే అవకాశం ఉంది. అలాగే నామినేటెడ్ పోస్టుల భర్తీ, పీసీసీ నూతన అధ్యక్షుడి ఎంపిక తదితర విషయాలపై చర్చిస్తారని సమాచారం. సీడబ్ల్యూసీ సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ కూడా పాల్గొననున్నారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు వంశీచంద్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహ హాజరు కానున్నారు.

## ఖజానా లోటుపై సమీక్ష

### ఆదాయ మార్గాలపై ప్రత్యేక దృష్టి
### ఎల్ఆర్ఎస్ క్లియర్ చేయాలని నిర్ణయం
### వివిధ శాఖాధికారులతో భట్టి సమావేశం



హైదరాబాద్,జూన్7 క్విక్ టుడే : ఖజానా లోటుపై ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. ఆదాయ మార్గాలపై అన్వేషణ చేపట్టింది. ఆదాయం పెంచుకుంటే తప్ప అప్పులకు వడ్డీలు కట్టలేని దుస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో వివిధ శాఖల అధికారులతో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సమీక్షించారు. మంత్రులు పొంగులేటి, పొన్న ప్రభాకర్‌లు కూడా ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్‌పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ దరఖాస్తులు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో మిగతా 2వ పేజీలో..

## ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతుల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్,జూన్7 క్విక్ టుడే : ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతుల షెడ్యూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం సాయంత్రం విడుదల చేసింది. ఈ నెల 8 నుంచి ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతుల ప్రక్రియ ప్రారంభం కానుంది. పదవీ విరమణకు 3 ఏండ్ల లోపు ఉన్న వారికి తప్పనిసరి బదిలీ నుంచి మినహాయింపు ఇవ్వనున్నారు. మల్టీ జోన్ 1లో శనివారం నుంచి ఈ నెల 22వ తేదీ వరకు, మల్టీ జోన్ 2లో రేపట్నుంచి ఈ నెల 30 వరకు బదిలీలు, పదోన్నతులు చేపట్టనున్నారు. కోర్టు కేసులతో గతంలో ఎక్కడ ప్రక్రియ ఆగిపోయిందో అక్కడి నుంచి బదిలీల ప్రక్రియ ప్రారంభం కానుంది. టెట్‌తో సంబంధం లేకుండానే ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ జరగనుంది.



## 21 వరకు కవిత జ్యుడిషయల్ కస్టడీ పొడిగింపు

న్యూఢిల్లీ,జూన్7(ఆర్ఎన్ఎ): ఢిల్లీ మద్యం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితురాలిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు జ్యుడీషియల్ కస్టడీ కోరుతూ శుక్రవారం సీబీఐ అధికారులు రౌస్ అవెన్యూ మిగతా 2వ పేజీలో..



## పరువు నష్టం కేసులో రాహుల్‌కు ఊరట

### బెయిల్ మంజూరు చేసిన కర్ణాటక కోర్టు

బెంగళూరు, జూన్7 క్విక్ టుడే : 'పరువునష్టం కలిగించే' ప్రకటనలు వేయించినందుకు బిజెపి కర్నాటక శాఖ దాఖలు చేసిన కేసు సందర్భంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి బెంగళూరులోని ప్రత్యేక కోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. కర్నాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రచురించిన ప్రకటనల్లో రాష్ట్రంలోని అప్పటి బిజెపి ప్రభుత్వం తన 2019-2023 పాలనలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. పరువునష్టం కేసు సందర్భంగా కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ ఈ నెల 1న కోర్టుకు హాజరైనప్పుడు వారికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ నెల 7న కోర్టుకు తప్పనిసరిగా హాజరు కావాలని రాహుల్ గాంధీని న్యాయమూర్తి కెఎన్ శివకుమార్ ఆ రోజు ఆదేశించారు. గత రెండు విచారణలకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరినందుకు రాహుల్ గాంధీ శుక్రవారం క్షమాపణ తెలియజేశారు. కోర్టు ఆయన క్షమాపణను అంగీకరించి రూ. 75 లక్షల ష్యూరిటీతో బెయిల్ మంజూరు చేసింది. రాహుల్ గాంధీతో పాటు సిద్ధరామయ్య, శివకుమార్ కూడా కోర్టుకు హాజరయ్యారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కర్నాటకలో అన్ని ప్రధాన మిగతా 2వ పేజీలో..

## 12న చంద్రబాబు ప్రమాణం

### మంగళగిరిలోనే ప్రమాణ కార్యక్రమం
### మోదీ సహా పలువురు ప్రముఖుల రాక
### మంత్రివర్గ కూర్పుపై త్వరలోనే బాబు చర్చలు
### స్పీకర్ పదవి కోసం పలువురు నేతల పోటీ



అమరావతి,జూన్7 క్విక్ టుడే : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నెల 12వ తేదీన కొలువుదీరనుంది. ఇందుకోసం మంగళగిరిలో ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. వర్షం పడే ఛాన్స్ ఉండడంతో అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రధాని మోడీ సహా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారు. ఆ రోజే కొందరు మంత్రులుగా ప్రమాణం చేసే అవకాశం ఉంది. అయితే ఎవరెవరు మంత్రులన్నది బాబు ఢిల్లీ నుంచి వచ్చిన తరవాత నిర్ణయించనున్నారు. ఇందులో మిగతా 2వ పేజీలో..

# రాష్ట్రపతితో మోదీ భేటీ

**ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతించాలని వినతి**
**ఎన్‌డిఎ నేతగా ఎన్నికైనట్లుగా పత్రం అందచేత**
**ఆదివారం నాటి ప్రమాణానికి రాష్ట్రపతి ఆమోదం**
**ముచ్చటగా మూడోసారి ప్రమాణానికి మోదీ సిద్ధం**
**మంత్రివర్గ కూర్పుపై పార్టీ సీనియర్లతో మోదీ కసరత్తు**
**కార్యక్రమానికి హాజరు కానున్న విదేశీ ప్రతినిధులు**



న్యూఢిల్లీ,జూన్7(ఆర్ఎన్ఎ): ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ నేతగా ఎన్నికైన నరేంద్ర మోదీ ఆదివారం సాయంత్రం ప్రధానిగా ప్రమాణం చేయనున్నారు. వరుసగా మూడోసారి ఆయన ప్రధాని బాధ్యతలు చేపట్టబోతున్నారు. ఎన్‌డిఎ భేటీ తరవాత శుక్రవారం సాయంత్రం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మోడీ కలిశారు. ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా తనను లోక్ సభ పక్షనేతగా ఎన్డీయే మిత్రపక్షాలు ఎన్నుకున్న తీర్మానాన్ని రాష్ట్రపతికి అందజేశారు. మోదీ వెంట ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలు ఉన్నారు. తమ కూటమికి మద్దతు ఇస్తోన్న పార్టీల లేఖలు, కొత్తగా ఎంపికైన మొత్తం ఎంపీల జాబితాను రాష్ట్రపతికి మోదీ అందించారు. ఈ క్రమంలో కేంద్రంలో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని మోదీని రాష్ట్రపతి ఆహ్వానించారు. మోదీకి రాష్ట్రపతి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు ఓ జ్ఞాపికను బహూకరించారు. దేశానికి మరింత సేవ చేయాలని ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించారని.. దేశ ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్తామని మోదీ అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతిచ్చే ఎంపీల జాబితాను రాష్ట్రపతికి అందించామని.. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరినట్లు చెప్పారు. ఈ నెల 9న ఆదివారం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు రాష్ట్రపతికి తెలియజేశామని వెల్లడించారు.ఢిల్లీలోని పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఎన్డీయే కూటమి నేతలు శుక్రవారం ఉదయం కీలక సమావేశం నిర్వహించారు. టీడీపీ అధినేత చంద్రబాబుతో పాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్, జేడీయూ చీఫ్ నితీశ్ కుమార్,ఏక్‌నాథ్ షిండే, చిరాగ్ పాశ్వాన్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్ నాథ్ సింగ్ ఎన్డీయే పక్షనేతగా మోదీని ప్రతిపాదించగా ఎంపీలంతా ఆమోదించారు. ఈ క్రమంలో ఆయన మూడోసారి ప్రధానిగా ఈ నెల 9న కర్తవ్యపథ్‌లో ప్రమాణం చేయనున్నారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు మోదీ బాధ్యతలు చేపట్టేలా

# ఖజానా లోటుపై సమీక్ష

మొదటి పేజీ తరువాయి..

ఉన్నాయని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ఈ పక్రియ ప్రారంభమైందని, సంబంధిత దరఖాస్తులను పూర్తి చేయడంలో ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ ముందే ఒఖా దరఖాస్తులు పూర్తిచేయకపోవడానికి గల కారణాలపై సమీక్షించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.ఈ పక్రియను త్వరగా పూర్తి చేసి ఖజానాకు అదనపు ఆదాయం సమకూర్చాలని కోరారు. పూర్తిగా అర్హత ఉన్న స్థలాలకే ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం అమలు చేయాలని, ప్రభుత్వ భూములు కబ్జా చేసి ఈ పథకం కింద ప్రయోజనం పొందే ప్రమాదం పొంచి ఉందని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఆదాయం పెంచే మార్గాలు అన్వేషించాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ఆర్థిక, రెవెన్యూ, ఎక్సైజ్, రవాణా, ఆరోగ్యశ్రీ విభాగాల పనితీరును సమీక్షించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. సమీక్షలో భాగంగా గత రెండు నెలల ఆర్థిక ప్రగతిని సమీక్షించారు. ఆ తర్వాత బ్జడెట్ అంచనాలకు అనుగుణంగా ఈ ఆర్థిక సంవత్సరంలోని మొదటి రెండు నెలలు కనబరిచిన పనితీరును సమీక్షించి ఆయా శాఖల్లో పనితీరు మెరుగుపరచుకోవడానికి యంత్రాంగాన్ని సిద్ధం చేసుకుని ఎలాంటి లీకేజీలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని పటిష్ట పరిచి బ్జడెట్ అంచనాలను అందుకోవాలని వివరించారు. ఆదాయం పెంచుకునేందుకు వాణిజ్య పన్నుల శాఖలో వేసిన కమిటీ పనితీరును డిప్యూటీ సీఎం భట్టి అడిగి తెలుసుకున్నారు. ఆదాయం పెంచుకునేందుకు కమర్షియల్ టాక్స్ విభాగాల్లో తరచూ సమీక్ష సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఆర్టీసీ ప్రస్తుతం వివిధ బ్యాంకులు, సంస్థలకు చెల్లిస్తున్న రుణాల వడ్డీ రేటును సమీక్ష చేసుకొని, తక్కువ వడ్డీ రేటు ఇచ్చే సంస్థలకు రుణాలు బదలాయింపు చేసుకుని ఆదాయం పెంచుకునే మార్గాలు అన్వేషించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఇటీవల సింగరేణిలో చేసిన ఈ ప్రయోగం ద్వారా వందల కోట్ల ప్రయోజనం చేకూరిన విషయాన్ని ఆర్టీసీ, రవాణా శాఖ అధికారులకు వివరించారు. హౌసింగ్ బోర్డ్, రాజీవ్ స్వగృహ పథకాల ద్వారా నిర్మించిన ఇల్లు, వచ్చిన ఆదాయం వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికీ విక్రయించని ఇల్లు, ఇళ్ల స్థలాలు వాటి పరిస్థితిని సమీక్షించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా సామాన్యుడు సంతృప్తి చెందడమే ప్రధాన లక్ష్యమని అధికారులకు సూచించారు. ఆరోగ్యశ్రీ బకాయిలను నెలవారి చెల్లించే పద్ధతిని
ఆచరణలో పెడుతున్నట్టు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రిలో అమలు చేస్తున్న ప్యాకేజీల ధరలకే ప్రైవేటు ఆస్పత్రిలో ఆయా చికిత్సలు అందించేందుకు వారిని ఒప్పించాలని, ఈ పథకం సామాజిక బాధ్యతలో భాగమని వారికి వివరించాలని, వారితో చర్చలు జరపాలని డిప్యూటీ సీఎం అధికారులను కోరారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, కమర్షియల్ టాక్స్ కమిషనర్ శ్రీదేవి, రవాణా శాఖ కమిషనర్ బుద్ధ ప్రసాద్, ఆర్థిక శాఖ జాయింట్ సెక్రెటరీ హరిత, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 12న చంద్రబాబు ప్రమాణం

మొదటి పేజీ తరువాయి..

ప్రధానంగా లోకేశ్, యనమల రామకృష్ణుడు, అచ్చన్నాయుడు, నారాయణ, తదితరుల పేర్లు వినిపిస్తున్నాయి. బిజెపి, జనసేనల నుంచి ఎవరన్నది కూటమి నేతల చర్చల్లో తేలనుంది. ఇదిలావుంటే స్పీకర్ పదవి కూడా కీలకమే కావడంతో పలువురు దీనికోసం పట్టుబట్టే అవకాశం ఉంది. స్పీకర్ పదవిపై మాత్రం సస్పెన్స్ వీడటం లేదు. స్పీకర్ పోస్ట్ కోసం ముగ్గురు, నలుగురు పోటీ పడుతున్నారు. జనసేన కోరుకుంటే నాదెళ్లకు ఆ పదవి దక్కవచ్చు. ఇకపోతే శాసనసభ వ్యవహారాలపై పట్టున్న నేతనే ఎన్నుకునే అవకాశం ఉంది. అయితే స్పీకర్ పదవి కోసం పోటీ పడుతున్న వారిలో ప్రముఖంగా వినిపిస్తోన్న పేరు రఘురామ కృష్ణరాజు. ఉండి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలుపొందారు. 2019 ఎన్నికల్లో నరసాపురం నుంచి పోటీ చేసి గెలుపొందిన సంగతి తెలిసిందే. తొలి నుంచి వైసీపీ, జగన్ లక్ష్యంగా విమర్శలు చేయడంతో టా÷-గ్గ÷ట్ అయ్యారు. అందుకోసమే నాలుగున్నరేళ్లు ఢిల్లీలో ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. అక్రమ కేసు బనాయించి రఘురామను వైసీపీ ప్రభుత్వం అరెస్ట్ చేయించింది. ఆ తర్వాత టీడీపీలో చేరి, ఉండి నుంచి పోటీ చేసి, గెలుపొందారు. తనకు స్పీకర్ పదవి కావాలని టీడీపీ అధినేత చంద్రబాబును రిక్వెస్ట్ చేసినట్టు తెలుస్తోంది.రఘురామ తర్వాత ప్రముఖంగా వినిపిస్తోన్న పేరు కళా వెంకట్రావు. రాష్ట్ర విభజన తర్వాత తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సారి చీపురుపల్లిలో మంత్రి బొత్స సత్యనారాయణను మట్టి కరిపించారు. తనకు స్పీకర్ పదవి కావాలని కళా వెంకట్రావ్ అడుగుతున్నారని తెలిసింది.కళా వెంకట్రావు తర్వాత మరొకరి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. సీనియర్ నేత ఆనం రాంనారాయణ రెడ్డి స్పీకర్ పదవిని ఆశీస్తున్నారు. ఆత్మకూరు నుంచి పోటీ చేసిన రాం నారాయణ రెడ్డి మేకపాటి విక్రమ్ రెడ్డిపై 7 వేల పైచిలుకు ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. స్పీకర్ పదవి చేపట్టాలని ఆసక్తితో ఉన్నారు. ఇదే విషయం చంద్రబాబుతో చెప్పారని తెలిసింది. వీరేకాక మరో ఇద్దరు, ముగ్గురు కూడా స్పీకర్ పోస్ట్ కోసం పట్టు బడుతున్నారు.

# రాహుల్‌కు ఊరట

మొదటి పేజీ తరువాయి..

ప్రవంతి దినపత్రికల్లో నిరుడు మే 5న నిందితులు 'అవినీతి రేటు కార్డు', '40 శాతం కమిషన్ సర్కార్' శీర్షిక కింద జారీ చేసిన ప్రకటనల్లో తప్పుడు, నిర్లక్షపూరిత ఆరోపణలు చేశారని నిరుడు జూన్‌లో దాఖలు చేసిన ఫిర్యాదులో బిజెపి ఆరోపించింది. కెపిసిసి అధ్యక్ష హోదాలో శివకుమార్, శాసనసభలో అప్పటి ప్రతిపక్ష నాయకుని హోదాలో సిద్దరామయ్య ద్వారా కర్నాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కెపిసిసి) ఆ ప్రకటనలు జారీ చేసిందని బిజెపి తన ఫిర్యాదులో ఆరోపించింది. రాహుల్ గాంధీ ఆ 'పరువునష్టం కలిగించే ప్రకటన'ను తన సామాజిక మాధ్యమం 'ఎక్స్' పోస్ట్‌లో పొందుపరిచారని బిజెపి పేర్కొన్నది. రాహుల్ గాంధీ స్వయంగా కోర్టు ముందు హాజరైన తరువాత బిజెపి 'ఎక్స్' పోస్ట్‌లో వ్యాఖ్యానిస్తూ, 'నేషనల్ హెరాల్డ్ కేసులో బెయిల్‌పై విడుదలైన నిందితుడు రాహుల్ గాంధీ ! నమ్మ బెంగళూరుకు మీకు స్వాగతం. కర్నాటకలోని మా నేతలపై మీరు ఉపయోగించిన, భారతీయ చట్టాల పరిణామాలను అనుభవించేందుకు మీకు స్వాగతం పలుకుతున్నాం' అని పేర్కొన్నది.

## 21 వరకు కవిత జ్యుడిషయల్
# కస్టడీ పొడిగింపు

మొదటి పేజీ తరువాయి..

కోర్టును ఆశ్రయించారు. దీంతో మరోసారి కవితకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించింది. జూన్ 21 వరకు రౌస్ అవెన్యూ కోర్టు కవితకు కస్టడీని పొడిగించింది. తదుపరి విచారణను జూన్ 21వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. అదే రోజు సీబీఐ చార్జిషీట్ పరిగణనలోకి తీసుకునే అంశంపై రౌజ్ అవెన్యూ కోర్టు విచారణ జరపనున్నది. సీబీఐ కేసులో కవితపై దాఖలైన చార్జిషీట్‌ను కోర్టు విచారణకు తీసుకున్నది. తాను చదువుకోవడానికి కొత్తగా 9 పుస్తకాలు కావాలని కోర్టును కవిత కోరింది. కవిత అభ్యర్థనను రౌస్ అవెన్యూ కోర్టు అంగీకరించింది.




## మేడిగడ్డ పనులు
# వేగవంతం



మొదటి పేజీ తరువాయి..

నన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. కాళేశ్వరంలోని బ్యారేజీలను పరిశీలించిన ఉత్తమ్.. ఎన్డీఎస్ఏ సూచనల మేరకే మరమ్మతులు చేస్తున్నట్లు చెప్పారు. నిపుణుల కమిటీ సూచనలు ఇచ్చే వరకు గేట్లు ఓపెన్ చేస్తామని చెప్పారు. కేసీఆరేమో నీళ్లు స్టోరేజ్ చేయొచ్చని ప్రచారం చేస్తున్నారు.. ఎన్డీఎస్ఏ వద్దంటోందని అన్నారు. మేడిగడ్డ, అన్నారం బ్యారేజ్ లో పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు ఉత్తమ్. సుందిళ్లలో నవయుగ కంపెనీ పనుల్లో ఆలస్యంగా జరుగుతున్నాయన్నారు. పనులు వేగవంతం చేయాలని నవయుగ కంపెనీ ప్రతినిధులను హెచ్చరించామన్నారు. కాంట్రాక్టు నిర్మాణ సంస్థల ఖర్చుతోనే ప్రస్తుతం తాత్కాలిక మరమ్మత్తులు జరుగుతున్నాయని చెప్పారు. ఎల్లంపల్లికి నీటిని ఎత్తి పోయవచ్చని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే మేడిగడ్డ కుంగిందన్నారు. పాలమూరు రంగారెడ్డికి 20 వేల కోట్లు ఖర్చు పెట్టి ఎకరాకు నీళ్ళియ్యలేదన్నారు. ఎన్నికల కోడ్ ఉండటంతో కాళేశ్వరం ప్రాజెక్టుపై రివ్యూ చేయలేదన్నారు ఉత్తమ్. కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా ఉంది.. 90వేల కోట్లకు వడ్డీ చెల్లిస్తున్నామని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఫలితాలు చూసిన తర్వాత కేసిఆర్ గురించి మాట్లాడుకోడం వేస్ట్ అని అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు నీళ్లు వచ్చే ప్రాజెక్ట్ చేపట్టడతామని చెప్పారు.
సుందిళ్ళ బ్యారేజ్ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను, గుత్తేదారు ఏజెన్సీలను ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నిర్మించిన మూడు బ్యారేజ్ ల సందర్శనలో భాగంగా శుక్రవారం తొలుత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంథని మండలం సిరిపురం గ్రామం వద్ద నిర్మించిన సుందిళ్ల
(పార్వతి) బ్యారేజ్ ను సందర్శించారు. సుందిళ్ల (పార్వతి) బ్యారేజ్ ను ఆసాంతం మంత్రి పరిశీలించారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అందించిన సూచనల ప్రకారం మరమ్మత్తు, పునరుద్ధరణ పనులు వేగవంతంగా పూర్తి కావాలని, క్షేత్రస్థాయిలో పనుల పురోగతిలో ఆశించిన మేర ఫలితం కనపడటం లేదని, అవసరమైన మేర అదనపు బృందాలను ఏర్పాటు చేసి పనులు వేగవంతం చేయాలని మంత్రి అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. బ్యారేజ్ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని, ప్రతి పనికి సంబంధించి నిర్దేశిత సమయాన్ని నిర్దేశించుకొని దానిలోపు ఆ పని పూర్తి చేసే విధంగా ఏజెన్సీలు పనిచేయాలని, ఏ పని ఎప్పటి వరకు పూర్తవుతుందో కాగితంపై షెడ్యూల్ రూపొందించి అందించాలని మంత్రి ఆదేశించారు. సుందిళ్ల (పార్వతి) బ్యారేజ్ సమీపంలో గల పంప్ హౌస్ సంరక్షణ కోసం నిర్మిస్తున్న కట్ట వల్ల స్థానికులకు కలిగే నష్టాన్ని స్థానిక మంత్రివర్యులు తో కలిసి అంచనా వేసి వాటి పరిష్కార మార్గాలను సూచిస్తూ ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి సంబంధిత ఇంజనీరింగ్ అధికారిని ఆదేశించారు. ప్రాజెక్టు ఈ.ఎన్.సి అనిల్ కుమార్ జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఆదేశాల ప్రకారం క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న పనుల వివరాలను మంత్రికి వివరించారు. రాబోయే వానాకాలంలో మూడు బ్యారేజీల సంరక్షణకు, తదుపరి ఎటువంటి డ్యామేజీ జరగకుండా పనులు చేపట్టామని ఈఎన్సీ తెలిపారు.




# ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ అగ్రగామి

**రాష్ట్రవ్యాప్తంగా 1.2 కోట్ల ఎకరాల్లో ధాన్యం ఉత్పత్తి**
**ప్రపంచ వరి సదస్సులో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**

హైదరాబాద్,జూన్7 క్విక్ టుడే : ధాన్యం ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రగామిగా ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. తెలంగాణలో క్రమంగా ధాన్యం ఉత్పత్తి పెరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1.2 కోట్ల ఎకరాల్లో ధాన్యం ఉత్పత్తి జరుగుతున్నదని పేర్కొన్నారు. ఆహార భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందన్నారు. అందరికీ ఆహార భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. హైదరాబాద్‌లోని తాజ్‌కృష్ణ వేదికగా జరుగుతున్న ప్రపంచ వరి సదస్సును రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. రెండు రోజులపాటు జరుగుతున్న ఈ సదస్సులో భారత్ సహా 30 దేశాలు పాల్గొన్నాయి. శాస్త్రవేత్తలు, రైస్ మిల్లర్ల సంఘాల ప్రతినిధులతోపాటు 250 మందికిపైగా ప్రతినిధులు పాల్గొన్నారు. భారత్‌లో వరిసాగు, ఉత్పత్తి, నాణ్యత, విదేశీ ఎగుమతుల పెంపుపై చర్చించనున్నారు. టెక్నాలజీ, మార్కెటింగ్, ఆహార భద్రత లక్ష్యాలుగా మేధోమథనం జరుగనుంది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రమన్నారు. ఇటీవలే దశాబ్ది ఉత్సవాలు జరుపుకున్నామని చెప్పారు. రాష్ట్రంలో రైస్ సమ్మిట్ నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. తెలంగాణ వరి ఉత్పత్తి థాయ్‌లాండ్‌తో సమానమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. తమది రైతు అనుకూల ప్రభుత్వమని చెప్పారు. వ్యవసాయానికి అన్ని రకాలుగా ప్రభుత్వం మద్దతు ఇస్తున్నదని తెలిపారు. రైతుల ధాన్యాన్ని ప్రభుత్వం కనీస మద్దతు ధరకు సేకరిస్తున్నదని వెల్లడించారు. వివిధ పథకాల కింద పౌషికాహారం పోర్టిఫికేషన్ బియ్యం సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో 3 వేల అత్యాధునిక రైస్ మిల్లులు ఉన్నాయని చెప్పారు. తెలంగాణలో నీటిపారుదల వనరులు పెరుగుతున్నాయని తెలిపారు.

# కీలక వడ్డీరెట్లు యధాతథం

**ఆర్‌బిఐ పరపతి విధానం ప్రకటించిన శక్తికాంత్ దాస్**

ముంబై,జూన్7 : కీలక వడ్డీ రేట్లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యధాతథంగా ఉంచింది . వరుసగా ఎనిమిదోసారి కూడా వడ్డీ రేట్లలో ఎటువంటి మార్పు చేయలేదు. రెపోరేటు 6.5 శాతంగానే కొనసాగనున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. ద్రవ్య పరపతి కమిటీ వివరాలను ఆయన వెల్లడిస్తూ.. ఆర్థిక వృద్ధి రేటు మెరుగ్గా ఉన్న కారణంగా.. ద్రవ్యోల్బణం అదుపులోనే ఉందన్నారు. గడిచిన కొన్నాళ్ల నుంచి ప్రపంచవ్యాప్తంగా ఏదో ఒక సంక్షోభం వస్తూనే ఉన్నదని, కానీ భారతీయ ఆర్థిక వ్యవస్థ మాత్రం బలమైన పునాదులతో ఉందని, ఇలాంటి అస్థిర వాతావరణంలో చాలా అప్రమత్తంగా ఉండాలని దాస్ పేర్కొన్నారు.రెపో రేటును 6.5 శాతం వద్దే ఉంచామని, గతంలో 2023లో చివరిసారి రెపో రేటును మార్చినట్లు తెలుస్తోంది. రెపో రేటును యధాతథంగా ఉంచేందుకు ఆరుగురు ఎంపీసీ సభ్యుల్లో నలుగురు అనుకూలంగా ఉన్నారు.

# చివరి ఆయకట్టు రైతులను ఆదుకోండి

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే గండ్ర



వరంగల్ జిల్లా ప్రతినిధి, జూన్ 07, క్విక్ టుడే న్యూస్ : గణపురం మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువు లిఫ్ట్ ఇరిగేషన్ పథకంతో ఎస్ఆర్ఎస్పీ డీబీఎం -38 కాలువ ద్వారా భూపాలపల్లి నియోజకవర్గంలోని కొత్తపల్లిగోరి, రేగొండ, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి మండలాల్లోని చివరి ఆయకట్టుకు నీరందించి, అన్ని చెరువులను నీటితో నింపాలని నీటి పారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఈరోజు శుక్రవారం మేడిగడ్డ బ్యారేజీ వద్ద భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కోరారు. ఈ మేరకు వారికి ఎమ్మెల్యే రెండు లెటర్లను అందజేశారు.గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ కవర్ కానటువంటి గ్యాప్ ఆయకట్టు ద్వారా భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం, భూపాలపల్లి మండలాల్లోని సుమారు 25 వేల ఎకరాలకు నీటిని అందించడం జరుగతుందని వివరించారు.ఈ రెండు ప్రాజెక్టులపై సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి త్వరలోనే ప్రాజెక్టులకు మంజూరు చేయించి ఇస్తామని తెలిపినట్లు ఎమ్మెల్యే జీఎస్సార్ తెలిపారు.

## లారీ యజమానుల, కార్మికుల సంక్షేమమే

# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



వరంగల్ జిల్లా ప్రతినిధి, జూన్ 07, క్విక్ టుడే న్యూస్ : లారీ యజమానుల, కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి పట్టణంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ది కాకతీయఖని లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం మహోత్సవం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే జీఎస్సార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం అసోసియేషన్ వారి కార్యాలయంలో టెంకాయ కొట్టి, వేదికపై నూతనంగా ఎన్నికైన ఐదుగురు సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ.. భూపాలపల్లి జిల్లా నూతన కార్యవర్గం సంఘం అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. లారీ యజమానులకు ఎలాంటి సమస్యలు వచ్చినా వెన్నంటే ఉండి కాపాడుకున్నామన్నారు. లారీల మీద ఆధారపడి వందలాది కార్మికుల కుటుంబాలు జీవనం సాగిస్తున్నారని, వారి సంక్షేమం కొరకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు, లారీ ఓనర్లు, డ్రైవర్లు ఉన్నారు.

## రోగులను లక్ష్యంగా చేసుకుని

# చోరీలకు పాల్పడుతున్న మహిళా అరెస్ట్



వరంగల్ జిల్లా ప్రతినిధి, జూన్ 07, క్విక్ టుడే న్యూస్ : ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ఒంటరి మహిళా రోగులను లక్ష్యంగా చేసుకొని గొలుసు చోరీ లకు పాల్పడుతున్న మహిళా దొంగ ను మట్టేవాడ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. ఈ మహిళా కిలాడీ నుండి పోలీసులు రెండు లక్షల యాభై వేల రూపాయల విలువైన 35 గ్రాముల బంగారు బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్ట్ కు సంబందించి వరంగల్ ఏసీపీ నందిరామ్ నాయక్ వివరాలు వెల్లడిస్తూ కరీంనగర్ జిల్లా, ముల్కనూర్ చెందిన తురసటి శారద (50) సులభం డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో చికిత్స కోసం ఒంటరిగా ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ఒంటరి రోగులతో పరిచయం పెంచుకొని వారితో చనువు వుంటూ సదరు మహిళా రోగులను నిందితురాలు నిర్మానుష్యమైన ప్రదేశాలకు తీసుకవేళ్ళి అక్కడ మహిళా రోగులను అదును చూసుకొని బెదిరింపులు పాల్పడంతో పాటు కొట్టి వారి ఒంటిపై వున్న బంగారు ఆభరణాలు చోరీ పాల్పడేది. ఇదే తరహాలో నిందితురాలు గత నెల 28వ తేదిన చికిత్స కోసం యం. జి. యం కు వచ్చిన మహిళా రోగి వద్ద బంగారు గొలుసును చోరీ చేసింది. ఈ సంఘటన పై భాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదుపై స్పందించిన మట్టేవాడ పోలీసులు కేసు నమోదు కొని ఇన్స్ స్పెక్టర్ గోపి ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకొని మట్టేవాడ నిందితురాలిని గుర్తించడం జరిగింది. నిందితురాలు మరో మారు చోరీ చేసేందుకు యం. జి. యంకు వచ్చినట్లుగా పోలీసులకు పక్కా సమాచారం రావడంతో ఎస్. ఐ విఠల్ తన సిబ్బందితో వెళ్ళి నిందితురాలిని అదుపులోకి విచారించగా నిందితురాలు నేరాన్ని అంగీకరించడంతో పాటు గతంలో ఎల్కతుర్తి, హుజురాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీలకు పాల్పడినట్లుగా అంగీకరించడంతో పాటు ఆమె ఇచ్చిన సమాచారంతో చోరీ సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకొని మహిళా దొంగ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సంఘటనలో నిందితురాలిని పట్టుకోవడంతో పాటు చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన మట్టేవాడ ఇన్స్ స్పెక్టర్ గోపి, ఎస్. ఐ విఠల్, కానిస్టేబుళ్ళు ఆలీ, హరికాంత్, రాజేందర్, మహిళా కానిస్టేబుల్ రమ్యలను వరంగల్ ఏసీపీ అభినందించారు.

## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు

# కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా 21 సెంటర్లు**

**పరీక్షకు హాజరు కానున్న 8,871 మంది అభ్యర్థులు**

**నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోనికి అనుమతి లేదు**

**ఎస్పీ రోహిత్ రాజు**




భద్రాద్రి కొత్తగూడెం జూన్ 7(క్విక్ టుడే): ఈనెల 9వ తేదీన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టి జి పి ఎస్ సి) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు పోలీసు శాఖ తరపున అన్ని రకాల భద్రతాపరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వివరించారు. జిల్లా వ్యాప్తంగా 21 సెంటర్లలో మొత్తం 8,871 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా భద్రతాపరంగా ఇతర శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుదని ఎవ్వరూ కూడా పరీక్ష కేంద్రం పరిసరాలలో తిరగటానికి విలులేదన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎలాంటి జిరాక్స్ షాపులు ఇంటర్నెట్ షాపులు తెరిచి ఉంచరాదని పేర్కొన్నారు. బయోమెట్రిక్ విధానం ద్వారా అభ్యర్థులను అనుమతించడం జరుగుతుందని అభ్యర్థులు బయోమెట్రిక్ వెరిఫికేషన్ సిబ్బందికి సహకరించాలని సూచించారు. గ్రూప్-1 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు పలు సూచనలు చేసినట్లు తెలిపారు. పరీక్ష రోజున ఉదయం 9 గంటల నుండి అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని ఖచ్చితంగా 10 గంటలకు ఎగ్జామ్ సెంటర్ గేట్లు మూసివేయడం జరుగుతుందన్నారు. 10 గంటల తర్వాత ఆలస్యంగా వచ్చిన ఎవ్వరినీ లోపలికి అనుమతించడం జరగదని వివరించారు. ఎగ్జామ్ కు వచ్చిన అభ్యర్థులు హాల్ టికెట్ మీదున్న నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఒక కలర్ ఫోటో ఒరిజినల్ ఆధార్ కార్డు డ్రైవింగ్ లైసెన్స్ ఉద్యోగి గుర్తింపు కార్డ్ ఓటర్ గుర్తింపు కార్డ్ ఏదైనా ఒకటి తప్పనిసరిగా తీసుకొని రావాల్సి ఉంటుందని తెలిపారు. హాల్ టికెట్ నందు ఫోటో సరిగ్గా కనిపించకపోయినట్లైతే 3-కలర్ ఫోటోలు తీసుకొని హాల్ టికెట్ పై గెజిటెడ్ అధికారి సంతకం చేయించుకొని రావలిసి ఉంటుందని వివరించారు. అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందస్తుగా చూసుకున్నట్లైతే పరీక్ష రోజు పరీక్ష కేంద్రానికి సులువుగా చేరుకోవచ్చు అని తెలిపారు. పరీక్ష రాయడానికి బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ను మాత్రమే అనుమతిస్తారని అన్నారు. పరీక్షా కేంద్రంలోనికి మొబైల్ ఫోన్స్ స్మార్ట్ వాచ్ కాలిక్యులేటర్స్ వైట్ పేపర్స్ పెన్ డ్రైవ్స్ లాంటి ఎలక్ట్రానిక్ గూడ్స్ ను అనుమతించడం జరగదన్నారు. ఎగ్జామ్ పూర్తయిన తర్వాత మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎవ్వరినీ బయటకు పంపడం జరగదని తెలిపారు. అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్ మాస్ కాపీయింగ్ చేసినట్లు తేలితే చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ రోహిత్ రాజు హెచ్చరించారు.

## ప్రైవేట్ జూనియర్ కళాశాలల

# ఫీజుల దోపిడీపై చర్యలు తీసుకోవాలి

## డి.ఐ.ఈ.ఓ కు వినతిపత్రం



నల్లగొండ జిల్లా ప్రతినిధి. జూన్ 7. (క్విక్ టుడే ) : నల్లగొండ జిల్లాలో ముఖ్యంగా నల్లగొండ పట్టణ కేంద్రంలో ప్రైవేట్ జూనియర్ కళాశాలల ఫీజుల దోపిడీ విచ్చలవిడిగా పెరిగింది. దీనిపై వెంటనే విచారణ జరిపించాలని, అధికంగా ఫీజులు వసూళ్లు చేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకొని, గుర్తింపు రద్దు చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దస నాయక్ కి పిడిఎస్‌యు - విజెఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర బాద్యులు ఇందూరు సాగర్, విజెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దీరావత్ వీరనాయక్‌లు పాల్గొని మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో మరియు పట్టణంలో ఇంటర్ కళాశాలల ఫిజుల దోపిడీకి అడ్డు,అదుపు లేకుండా పోయిందని, ఫీజులను నియంత్రించ డంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు విఫలమైనారని అన్నారు. పట్టణంలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలలు కార్పొరేట్ స్థాయిలో ఫిజుల దోపిడీకి తెర లేపారని మండిపడ్డారు. అడ్మిషన్ పేరుతో వెయ్యి రూపాయల నుండి మూడు వేల వరకు, టిసీ పేరుతో వెయ్యి, డోనేషన్, హాస్టల్ ఫీజు లక్ష నుండి లక్ష యాభై వేల రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు.

ఎమ్ సెట్, స్పార్క్ పేరుతో అదనంగా 15వేలు, పుస్తకాల పేరుతో 10 వేల రూపాయలు విద్యార్థుల నుండి ముక్కు పిండి వసూళ్లు చేస్తున్నారని దుయ్యబట్టారు. దోబీ పేరుతో డబ్బులు 5 వేల వరకు వసూళ్లు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, అద్దెభవనాల్లో నిర్వహిస్తూ, ఒక్క పర్మిషన్ తో రెండు,మూడు అద్దె భవనాలల్లో తరగతులు నిర్వహిస్తున్నారని అన్నారు. హాస్టళ్లకు ప్రభుత్వ అనుమతి లేకుండా విచ్చలవిడిగా అడ్మిషన్లు తీసుకుం టున్నారని,ఇరుకిరుకు గదుల్లో 60-70 మంది విద్యార్థులను ఉంచుతున్నారని అన్నారు.ఈ లాంటి కళాశాలలో విచారణ జరిపించి గుర్తింపు రద్దుచేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలె పవన్ ,జిల్లా నాయకులు బోల్క పవన్,శివ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

## కేంద్ర బడ్జెట్ లో రెండు లక్షల కోట్లు కేటాయించాలి

## వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య




నల్లగొండ జిల్లా ప్రతినిధి. జూన్ 7. (క్విక్ టుడే ) : వ్యవసాయ రంగంలోకి యంత్రాలు రావడంతో గ్రామీణ ప్రాంతంలో పేదలకు పనులు లేకుండా పోయాయని కూలీలను ఆదుకోవాలంటే కేంద్ర బడ్జెట్ లో రెండు లక్షల కోట్లు కేటాయించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నల్లగొండలోని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పిడి కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూపోరాటాల ఫలితంగా వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నీరుగారిచి నిర్వీర్యం చేస్తుందని చట్టాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ఉపాధి కార్మికులపై ఉందని పిలుపునిచ్చారు. పెండింగ్ బకాయిలు చెల్లించాలి అన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, ప్రతి కుటుంబానికి 200 రోజులు పని కల్పిస్తూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 600 రూపాయలు దిన కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు.మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ చట్టానికి నిధులు కుదించి క్రమేపీ చట్టం లేకుండా చేస్తున్నాడని మోడీ విధానాలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత కార్మికులపై ఉందని తెలిపారు. వ్యవసాయ రంగంలోకి యంత్రాలు రావడంతో పని దినాలు తగ్గిపోయాయని గ్రామీణ ప్రాంతంలో ఉన్న కార్మికులు ఉపాధి పై ఆధారపడి జీవనం కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని రాష్ట్ర బడ్జెట్లో 15% నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు .పోరాటాల ఫలితం వచ్చిన ఉపాధి హామీ చట్టానికి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ప్రతి సంవత్సరం బడ్జెట్లో కోత విధిస్తూ 2 లక్షల కోట్లు అవసరం ఉండగా ఈ సంవత్సరం బడ్జెట్లో 63 వేల కోట్లు మాత్రమే కేటాయించడం జరిగిందని దీని ఫలితంగా గత సంవత్సరం,ఈ సంవత్సరం పనిచేసిన కూలీలకు నేటికీ బిల్లులు చెల్లించకపోవడం కోత విధించడమే కారణమని, తద్వారా వ్యవసాయ పేదలకు ఉపాధి హామీ చట్టాన్ని దూరం చేయాలని ఉద్దేశంతోటే నిధులు తగ్గిస్తూ ఉన్న దుస్థితి భారతదేశంలో కొనసాగుతుందని తెలియజేశారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇచ్చి ఈ దేశంలో ఉన్న నిరుద్యోగాన్ని నిర్మూలిస్తానని చెప్పిన ఆయన అధికారంలో కి వచ్చేనాటికి 2:30 కోట్ల నిరుద్యోగులు ఈరోజు 14 కోట్లకు పెరిగిపోయారని ఏ ఒక్కరికి ఉద్యోగం ఇవ్వకపోగా ప్రభుత్వ రంగ సంస్థలు లాభాల్లో నడుస్తున్న పరిశ్రమలన్నీ మూత వేసి సుమారు 18 1/2 కోట్ల మందిని నిరుద్యోగుల్ని తయారుచేసిన ఘనత మోడీ ప్రభుత్వాన్నిదని తెలిపారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో 15% ఉపాధి హామీకి, నిధులు కేటాయించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం సమస్యలపై జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పిడి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ, రాష్ట్ర కమిటీ సభ్యుడు కత్తుల లింగస్వామి, కంబాలపల్లి ఆనంద్, డి రవి నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు గండమల్ల రాములు, మన్నెం బిక్షం, చెరుకు పెద్దలు, జిల్లా సహాయ కార్యదర్శులు కందుకూరి కోటేష్, చింతపల్లి లూర్దు మారయ్య, ఉడుగుండ్ల రాములు, సుకన్య, జోగు లక్ష్మయ్య, గోలి నరసింహ, దండు నాగరాజు, దండు శ్రీను, రత్నం యాదయ్య, సత్యం నరేష్, అంజయ్య ,తులసి,వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయంగా ఎదుర్కోలేకే తప్పుడు ఆరోపణలు

**గిరిజన బిడ్డ ఎదగడం ఓర్వలేకపోతున్న బీఆర్ఎస్ కార్పొరేటర్లు**

**డివిజన్ అభివృద్ధి కోసం పార్టీ మారడం తప్పా..?**

**బిఆర్ఎస్ కార్పొరేటర్ల వాఖ్యలపై సుభాష్ నాయక్ ఆగ్రహం**



పీర్జాదిగూడ, క్విక్ టుడే న్యూస్ : పీర్జాదిగూడ కార్పొరేటర్లు తాను రాజకీయంగా ఎదగడం చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ కార్పొరేటర్ సుభాష్ నాయక్ తీవ్రంగా మండిపడ్డారు. మేయర్ జక్క వెంకట్ రెడ్డి గురువారం ఏర్పాటు మీడియా సమావేశంలో బిఆర్ఎస్ కార్పొరేటర్లు పాల్గొని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ సుభాష్ నాయక్ అక్రమాస్తులను కాపాడుకునేందుకే కాంగ్రెస్ పార్టీలో చేరాడని చేసిన ఆరోపణలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు, దీనికి కౌంటర్‌గా శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సుభాష్ నాయక్ మాట్లాడుతూ మధ్యతరగతి బంజారా కుటుంబంలో పుట్టిన తన కుటుంబానికి మూడు దశాబ్దాల రాజకీయ చరిత్ర ఉందని, కృషి, పట్టుదలనే ఆయుధంగా,ప్రజాసేవే లక్ష్యంగా ఆర్.ఎం.పి డాక్టర్ గా మేడిపల్లిలో తన ప్రస్థానాన్ని ప్రారంభించి, తెలంగాణ ఉద్యమంలో సుదీర్ఘకాలం స్వరాష్ట్ర సాధన కోసం కృషిచేసిన ఉద్యమ చరిత్ర ఉందన్నారు. మేడిపల్లి ప్రజల ఆశీస్సులతో ఎంపీటీసీగా కార్పొరేటర్ గా విజయం సాధించానని, డివిజన్ అభివృద్ధి కోసమే పార్టీ మారానని తెలిపారు. కానీ కొందరు బి ఆర్ ఎస్ కార్పొరేటర్లు నన్ను వ్యక్తిగతం గా విమర్శించడం మంచిది కాదని,తమ సొంత రాజకీయ ప్రయోజనాల కోసం దళిత గిరిజన బిడ్డలను పావులుగా వాడుకుంటున్నారని అన్నారు. బి ఆర్ ఎస్ కార్పొరేటర్లు ఎన్.మధుసూదన్ రెడ్డి, దొంతిరి హరి శంకర్ రెడ్డి,బి అర్ ఎస్ నాయకుడు లేతకుల రఘుపతి రెడ్డి, తన పై చేసిన ఆరోపణలను నిరూపిస్తే నేను దేనికైనా సిద్ధమని, బిఆర్ఎస్ నాయకులు సవాల్ విసిరారు. తన ఆస్తుల పూర్తి వివరాలు మీడియా ముందు సమర్పించడానికి సిద్ధంగా ఉన్నానని, తమ స్వలాభం కోసం ఎదుటి వ్యక్తులపై విమర్శలు చేయడం మంచిది కాదని, కార్పొరేటర్లపై సుభాష్ నాయక్ మండిపడ్డారు. గతంలో నవరత్నాల పేరుతో మేయర్ పై అనేక అబండాలు వేసి కుట్రలు చేసినప్పుడు సైతం మేయర్ వేన్నంటే అండగా ఉన్నానని, నేటికీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అంటే అభిమానం,సోదర భావం అలాగే ఉందన్నారు.

### కౌంటింగ్ పూర్తయ్యే వరకు

# పటిష్టమైన భద్రత

### నల్లగొండ జిల్లా ఎస్పీ చందనా దీప్తి



నల్లగొండ జిల్లా ప్రతినిధి.జూన్ 7. (క్విక్ టుడే ) : ఉమ్మడి నల్లగొండ,ఖమ్మం, వరంగల్ యం.ఎల్.సి పట్టభద్రుల ఉప ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ఠ భద్రతా కొనసాగుతోంది అని జిల్లా ఎస్పి చందనా దీప్తి వెల్లడించారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. విజయోత్సవ ర్యాలీలకు అనుమతి తప్పనిసరి అని అన్నారు .ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడితే ఆర్.పి ఆక్ట్ ప్రకారం చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఎలక్షన్ గైడ్ లైన్స్ ప్రకారం కేసు అయిన వారు భవిష్యత్ లో పోలింగ్ ఏజెంట్లు గా అనర్హులు అని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఎలక్షన్ నిబంధనలకు కట్టుబడి కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు సహకరించాలి అని కోరారు.

# జూన్ నెల పర్యావరణ రక్షణ మాసంగా జరుపుకోవాలి

### క్లీన్ హెూం గ్రీన్ హెూం ప్రోగ్రాం ఆర్గనైజర్ ఆదిమల్ల మణిరాజు





నల్లగొండ జిల్లా ప్రతినిధి. జూన్ 7. ( క్విక్ టుడే) : ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా క్లీన్ హెూమ్ -గ్రీన్ హెూమ్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో జూన్ నెల మొత్తము పర్యావరణ రక్షణ మాసంగా జరుపుకోవాలని నిర్ణయించారు. దీనిని పురస్కరించుకొని ఈ నెల మొత్తం ప్రతిరోజు పర్యావరణాన్ని కాపాడుట కొరకు వివిధ ప్రాంతాలలో పదివేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టనైనది. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మిర్యాలగూడ రోడ్డులోని ద్వారకా నగర్ కాలనీలోని క్లీన్ హెూం గ్రీన్ హెూమ్ ప్రోగ్రాం సభ్యులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినైనది. దీనికి ముఖ్యఅతిథిగా ఆర్గనైజర్ ఆదిమల్ల మణిరాజు వెళ్ళి ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్కైన నాటి పెంచే బాధ్యత తీసుకోవాలని వార్డు ప్రజలను కోరారు..ఈ కార్యక్రమలో ప్రోగ్రామ్ సభ్యులు వేముల సైదులు, వల్లపుదాసు మధు, లిఖిత, మహిపాల్, పొట్టపంగి శ్రీనివాస్, లక్ష్మి , పావని, శశికళ, జ్యోతి, మరియు చింతపల్లి లింగమయ్య పాల్గొన్నారు.

# న్యాయం కోసం పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన




చెన్నూర్, జూన్ 07. క్విక్ టుడే న్యూస్ : తమ భూమిని ఆక్రమించుకున్న వారిపై పిర్యాదు చేసినా పోలీసులు తమ ఆవేదనను పట్టించుకోవడం లేదంటూ చెన్నూరు పోలీస్ స్టేషన్ ఎదుట దుగ్నేపల్లి గ్రామానికి చెందిన ఎరుకల దేవయ్య అనే వ్యక్తి పలువురు ప్రజా సంఘాల నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేసిన ఘటన స్థానికంగా చర్చనీయం అయింది. చెన్నూరు పట్టణ పరిధిలో గల తన రెండు గుంటల స్థలాన్ని బండారు చిన్నన్న అనే వ్యక్తి దళితుడినైన నా స్థలాన్ని తన కుమారులతో కలిసి సంవత్సర కాలంగా ఆక్రమించుకొని తనను భయభ్రాంతులకు గురి చేస్తూ, తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుండగా, అట్టి విషయమై 15రోజుల క్రితం చెన్నూరు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా పోలీసులు తమని పట్టించుకోవడం లేదని, న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నా పోలీసులు స్పందన కరువైందని, ఇదేంటని ప్రశ్నించగా తనపై, తనకు మద్దతుగా నిలిచిన ఓ సమాజిక కార్యకర్త అయిన మద్దెల భవానిపై అక్రమ కేసులు బాణాయించి తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు తమ ఆవేదనను అర్ధం చేసుకొని తన స్థలాన్ని ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని దేవయ్య కోరారు. ఎస్సై శ్వేత నిరసన విరమించుకోవాలని, విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వగా వారు నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యూ నాయకురాలు మద్దెల భవాని, ఐఎఫ్టీయూ జిల్లా నాయకుడు గోపినాథ్, డివిజన్ అధ్యక్షుడు రమేష్ పాల్గొన్నారు.

## బిఏఎస్ సీట్లు కేటాయించని

# స్కూల్ లపై చర్యలు తీసుకోవాలి

### డీఈఓ ఆఫీస్ ముందు కెవిపిఎస్ ధర్నా




నల్లగొండ జిల్లా ప్రతినిధి. జూన్ 7. (క్విక్ టుడే ) : రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యను అందించడానికి బెస్ట్ అవైలబుల్ స్కీం క్రింద దళిత గిరిజన విద్యార్థులకు ఫీజులు చెల్లిస్తూ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులను చదివిస్తున్నారని కానీ బిఏఎస్ స్కీం కింద సీట్లు కేటాయించని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కులవ్యక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. శుక్రవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో నల్లగొండ డిఇఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ సౌకర్యాలు పొందుతూ దళిత గిరిజన విద్యార్థులకు సీట్లు కేటాయించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. అధిక ఫీజులు ఎయిడెడ్ పాఠశాలలో ప్రభుత్వ జీతాలు పొందుతూ మళ్లీ విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. వసూలు చేయడం అన్యాయం అన్నారు. నల్లగొండలో సెయింట్ ఆల్ఫెన్సెస్,లిటిల్ ఫ్లవర్, నల్లగొండ పబ్లిక స్కూల్, నారాయణ స్కూల్, ఎంవీఆర్, ఎస్పిఆర్,ఏకలవ్య, లాంటి స్కూళ్లలో తప్పక అడ్మిషన్స్ ఇవ్వాలని కోరారు. అడ్మిషన్స్ నిరాకరిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ గౌరవ హరిచందన దాసరి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రైవేటు పాఠశాలలో నిమ్న జాతుల పిల్లలకు సీట్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో ప్రైవేటు పాఠశాలల యజమాన్యం తన ఇష్టానుసారంగా నడుపుతున్నారని అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. సీట్ల కేటాయింపులు ఇవ్వని పాఠశాలల ముందు పెద్ద ఎత్తున ధర్నాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ అధ్యక్షుడు కొండేటి శ్రీను జిల్లా ఆఫీసు బేరర్స్ బొట్టు శివకుమార్, కోడి రెక్క మల్లన్న, పెరిక విజయ్ కుమార్, బొల్లు రవీందర్, ఉంటే పాక కృష్ణ, కోడి రెక్క రాధిక, పెరికే విజయకుమార్, జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు బాబురావు, దంతాల నాగార్జున, పెరికే మల్లయ్య, దేవయ్య,అచ్చాలు, పెరికే మల్లయ్య, శివలింగం. తదితరులు పాల్గొన్నారు.

# పివి కాలనీలో దొంగల హల్‌చల్

### ఊరు వెళ్లిన కార్మిక కుటుంబాల ఇండ్లనే టార్గెట్ చేస్తున్న దొంగలు

### కంటికి కనిపించని ఇవి కాలనీ పోలీస్ కంట్రోల్ రూమ్



పినపాక జూన్ 7, క్విక్ టు డే న్యూస్ : రాత్రి పగలు సింగరేణి బొగ్గు బావులలో ఓపెన్ కాస్ట్ ప్రాంతాల్లో షిఫ్ట వైస్ గా విధులు నిర్వహిస్తూన్న కార్మికులు నెల జీతం లో అంతో ఇంతో కూడబెట్టుకొని పిల్లల చదువులు నగలు నట్రాలు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న కార్మిక కుటుంబాల ఇండ్లపై గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి వేళ మిట్ట మధ్యాహ్నం ఎవరో లేని సమయంలో తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న సొత్తును దొంగలించుకుపోతున్న దొంగలతో పి వి కాలనీలో నివాసముంటున్న కార్మిక కుటుంబాలు బెంబేలెత్తి పోతున్నారని టీబీజీకేఎస్ నాయకులు నాగేల్లి శుక్రవారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణి పీవీ కాలనీ ఏరియాలో వరుసగా జరుగుతున్న దొంగతనాల దృష్ట్యా గతములో ఏర్పాటు చేసిన పోలిస్ కంట్రోల్ రూము పునరుద్దరించి రాత్రి పూట మరింత గస్తీ పెంచాలనే విషయంపై డి. యస్. పి కి వినతి అందించినట్లు తెలిపారు. దొంగలు పడ్డ కార్మిక కుటుంబం లో ఆర్ధికముగా నష్టపోవటమే కాకుండా కుటుంబాలు వీధిన పడ్డ సందర్భాలు ఉన్నాయని తెలిపారు.. కార్మికులు రాత్రివేళ బయటకు రావాలంటే భయపడుతున్నారని అన్నారు. మణుగూరు ఏరియాలో సుమారుగా 2600 మంది సింగరేణి లో కార్మికులు పనిచేస్తున్నారని అందులో 2000 మంది కార్మికులకు పైగా పి.వి.కాలనీ ఏరియాలోనే నివాసం ఉంటున్నారని కుటుంబ అవసరాల నిమిత్తం ఊరికి వెళ్లిన, రాత్రి షిఫ్ట్ డ్యూటీలకు వెళ్లిన క్వార్టర్స్ ను దొంగలు టార్గెట్ చేసి దొంగతనాలు జరుపుతున్నారని తెలిపారు. జరుగుతున్న దొంగతనాల వల్ల కార్మిక వారి కుటుంబ సభ్యులు భయాందోళనకు



గురవుతున్నారని తెలిపారు. ఏరియా హాస్పిటల్ ఎదురుగా ఏర్పాటు చేసిన పోలిస్ కంట్రోల్ రూమును పునరుద్దరించి తగు సిబ్బందిని కేటాయించి గస్తీ మరింతగా పెంచాలని వారు కోరారు. ఈ సందర్భంగా డీఎస్పీ సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామాచారి, బంగారి పవన్ కుమార్, మునిగెల నాగేశ్వర రావు, వినయ్ కుమార్, శ్రీనివాస్, రమేష్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

## కేవీపీఎస్ జిల్లా శిక్షణ తరగతులు

# జయప్రదం చేయండి

### ఈనెల 26, 27న నల్లగొండలో నిర్వహణ




నల్లగొండ జిల్లా ప్రతినిధి.జూన్ 6. (క్విక్ టుడే ) : సామాజిక ఉద్యమాలు, దళితుల సంక్షేమం కొరకు దళితులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నికరమైన పోరాటాలు నిర్వహిస్తున్న కెవిపిఎస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి శిక్షణ తరగతులు ఈనెల 26, 27 న నల్లగొండలో నిర్వహిస్తున్నట్లు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున తెలిపారు. దొడ్డి కొమరయ్య భవనంలో కెవిపిఎస్ నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అధ్యక్షతన శుక్రవారం జరిగినది. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ జిల్లాస్థాయిలో సంక్షేమ హాస్టల్స్ సమస్యలపై సమగ్ర సర్వే నిర్వహిస్తామని తెలిపారు. సంక్షేమ హాస్టల్లో సమస్యలకు నిలయంగా మారాయని తెలిపారు. బి ఏ ఎస్ స్కీం కింద సీట్ల కేటాయింపు పారదర్శకంగా జరగాలని వసతులు లేని శ్రీ చైతన్య స్కూల్లో అడ్మిషన్లు నిలిపివేయాలని తెలిపారు. ప్రైవేటు బిల్డింగుల్లో హాస్టల్లో నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని తెలిపారు. మరియు దళిత కాలనీలో సమస్యలను వెలికి తీసి కంటిన్యూగా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు దళితులకు రావలసిన సబ్సిడీ ఫండ్స్ విడుదల చేయకపోవడం అన్యాయమన్నారు ఎస్సీ ఎస్టీ అత్యాచార బాధితులకు ఇవ్వాల్సిన నిధులను కూడా విడుదల చేయకపోవడం పాలకులుకున్న చిత్తశుద్ధి ఏమిటో తెలియజేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ అధ్యక్షుడు కొండేటి శ్రీను జిల్లా ఆఫీసు బేరర్స్ బొట్టు శివకుమార్, కోడి రెక్క మల్లన్న, పెరిక విజయ్ కుమార్, బొల్లు రవీందర్, ఉంటే పాక కృష్ణ, కోడి రెక్క రాధిక, పెరికే విజయకుమార్, జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు బాబురావు, దంతాల నాగార్జున, పెరికే మల్లయ్య, దేవయ్య,అచ్చాలు, పెరికే మల్లయ్య, శివలింగం. తదితరులు పాల్గొన్నారు.

# టైమ్ టుడే

The New Generation Telugu Daily

శనివారం, జూన్ 08, 2024


# మేడ్చల్


## శ్రీకాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ (టైమ్ టుడే ): ఉప్పల్ భగాయత్ లోని కాలభైరవ స్వామి దేవాలయంలో కాలభైరవ స్వామికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో కాలభైరవ స్వామి కమిటీ మెంబెర్స్ శమీర్పేట్ వినోద్ రెడ్డి, కంచమీది శివయ్య, ఉపేందర్, భాషపల్లి నిరంజన్ చారి, ఉప్పల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకుల మహేందర్, జెట్ట కిశోర్, సుక్క కిరణ్, భాషపల్లి నిరంజన్ చారి, కాడిగే శేఖర్, ఏమండ్ల రాం రెడ్డి, అలెగ్జాండర్, గొరిగే ఐలేష్, సురేష్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.ఽ


## తెల్ల రేషన్ కార్డు కలిగిన వారు
# విద్యుత్ బిల్లు చెల్లించొద్దు
## ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి



ఘట్కేసర్(టైమ్ టుడే ): మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగం చేసుకునే వినియోగదారుల గృహజ్యోతి పథకం కింద ధరఖాస్తు చేసుకున్నా లేదా తెల్లరేషన్కార్డు, కల్గి ఉన్నా జీరోబిల్లు రాకపోయిన విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేదని విద్యుత్ అధికారులతో చర్చించి ఈ విషయాన్ని ధ్రువీకరించారు కొంతమంది అమాయక ప్రజలకు దగ్గర డబ్బులు వసూలు చేయడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈవిషయంలో వినియోగదారులు ఏలాంటి ఆందోళన చెందకూడదని మీడియా ద్వారా తెలియజేశారు.

## ప్రసాద్ హాస్పిటల్స్ లో వృద్ధుడికి అరుదైన హృదయ చికిత్స

### ట్రాన్స్ అయోర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్ లో విజయం సాధించిన వైద్యులు




కాప్రా (టైమ్టుడే):గుండె జబ్బుతో బాధపడుతున్న 79 ఏళ్ల వృద్ధుడికి ప్రసాద్ హాస్పిటల్స్లో ట్రాన్స్ అయోర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్ (టీఏవీఐ) ప్రక్రియలో వైద్యులు విజయవంతంగా చికిత్స చేశారు. నాచారం ప్రసాద్ హాస్పిటల్లోని కార్డియాలజిస్టు వైద్యులు సంపత్, సాయి కృష్ణతో కూడిన బృందం వాల్వ్ ను చికిత్స చేయడానికి మినిమల్లీ ఇన్వాసివ్, పేషెంట్ ఫ్రెండ్లీ అయిన టీఏవీఐ విధానాన్ని ఉపయోగించారు. ఈ విధానంలో విజయవంతంగా చికిత్స చేశారు. దీంతో బైపాస్ సర్జరీ ని నివారించగలిగారు. ఈ సందర్భంగా ప్రసాద్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సుమా ప్రసాద్ మాట్లాడుతూ ట్రాన్స్ అయోర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్ అనేది శస్త్రచికిత్సకు ప్రత్యామ్నాయం అన్నారు. ఇది తక్కువ ప్రమాదకరమన్నారు. రోగి మెలకువగా ఉన్నప్పుడు చేయడం, పెద్ద కోతలు లేకుండా చేయడం దీని ప్రత్యేకత అన్నారు. ఈ చికిత్స విధానంలో రోగులు త్వరగా కోలుకుంటారని,రెండు రోజుల్లోని తిరిగి వెళ్లిపోవడం ఈ ప్రక్రియలో సాధ్యమన్నారు. హైదరాబాద్లో ప్రసాద్ హాస్పిటల్స్ అతి తక్కువ ఖర్చుతో ప్రీమియం హెల్త్కేర్ అందిస్తుందన్నారు.

## గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలు
# పారదర్శకంగా నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య
### పరీక్ష నిర్వాహన పరిశీలకులకు శిక్షణ



మేడ్చల్ కలెక్టర్ (టైమ్ టుడే ): గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంత వాతావరణంలో,పారదర్శకంగా ఎలాంటి తప్పిదాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, విజేందర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో 105 సెంటర్ ఉన్నాయని,69727 మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణలో 105 మంది డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, జాయింట్ కస్టోడియన్ ఆఫీసర్స్ 7, స్ట్రాంగ్ రూమ్స్ 7, రూట్స్ 18,రూటు ఆఫీసర్స్ 18 మంది, ఫ్లయింగ్ స్కాట్స్ 22 మంది, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్స్, 276, అబ్జర్వర్స్105 మంది నియమించడం జరిగిందని అన్నారు. జూన్ 9న ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ఈ పరీక్ష ఉంటుందన్నారు. ఈ పరీక్ష కు సంబంధించి చేపట్టాల్సిన విధి విధానాలపై సంబంధిత అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలో ఎలాంటి తప్పిదాలకు తావివ్వకుండా, జాగ్రత్తగా పరీక్ష నిర్వహించాలని తెలిపారు. అధికారులు సమన్వయతో పని చేయాలని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కేంద్రాల్లో అధికారులు సిట్టింగ్ అరేంజ్మెంట్ పరిశీలించాలన్నారు. పరీక్షా కేంద్రానికి ప్రశ్నాపత్రాలు తిరిగి పరీక్ష కేంద్రం నుండి జవాబు పత్రాలు రిసెప్షన్ సెంటర్ తరలించడంలో అప్రమత్తంగా ఉండాలి. పోలీస్ బందోబస్తుతో తీసుకొని వెళ్లి పరీక్షా కేంద్రాల్లోని లైజ నింగ్ అధికారులకు అందజేయాలి అన్నారు. పరీక్షా కేంద్రం పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా సమయంలో మూడు గంటల పాటు జిరాక్స్ సెంటర్లను పూర్తిగా మూసి వేయించాలన్నారు. ఆడ,మగ అభ్యర్థులను విడివిడిగా తనిఖీ చేయాలన్నారు. 100శాతం బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యుత్తు, టాయిలెట్స్, త్రాగునీరు ఉండే విధంగా అన్ని%శ్రీ% ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరీక్షించి, అభ్యర్థి యొక్క హాల్ టికెట్, ఫోటోను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. పరీక్షా సమయంలో ఎలాంటి తప్పు పరీక్ష సమయంలో ఏలాంటి తప్పులు జరిగిన సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. పూర్తి పోలీసు బందోబస్తు మధ్య పరీక్ష నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష రోజున ప్రతి సెంటర్ ను మూడుసార్లు పరిశీలించాలన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రంలోనికి ప్రవేశించడానికి ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు అనుమతి ఉంటుందని ఉదయం 10 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనను పరీక్ష హాల్లోనికి అనుమతించబడదని తెలిపారు. పరీక్ష కేంద్రం మెయిన్ గేటు ఉదయం 10 గంటలకు మూసివేస్తారని

తెలిపారు. పరీక్షా కేంద్రంలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్,మొబైల్స్, క్యాలిక్యులేటర్లు, చేతి గడియారాలు, హ్యాండ్ బ్యాగులు, అనుమతించబడవని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఇందులో పొందుపరిచిన సూచనలు పాటించాలని తెలిపారు

### పరీక్ష పత్రాలకు కట్టుదిట్టమైన భద్రత...

కట్టుదిట్టమైన భద్రతలో ప్రశ్నాపత్రాలని భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ లను సన్నద్ధం చేయాలని జిల్లాకు ముఖ్యమైన సామాగ్రి, ప్రశ్నాపత్రాలు చేరుకుంటున్నందున వాటిని భద్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

## ఆరోపణలు నిరూపిస్తే
# దేనికైనా సిద్ధం

### సవాల్ విసిరిన కార్పొరేటర్ సుభాష్ నాయక్
### తమ సొంత రాజకీయ ప్రయోజనాలకు కోసం
### బంజారా బిడ్డను బలి చేస్తారా...?
### డివిజన్ అభివృద్ధి సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరాను
### అంచలంచెలుగా ఎదిగిన ప్రజా సేవకుడిని
### బిఆర్ఎస్ కార్పొరేటర్ల తప్పుడు ఆరోపణలపై ఆగ్రహం వ్యక్తం చేసే సుభాష్ నాయక్



పీర్జాదిగూడ, (టైమ్ టుడే ): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పై అవిశ్వాసం రోజుకో కొత్త మలుపు తిరుగుతుంది. పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి గురువారం ఏర్పాటు మీడియా సమావేశంలో బిఆర్ఎస్ కార్పొరేటర్లు పాల్గొని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ సుభాష్ నాయక్ అక్రమాస్తులను కాపాడుకునేందుకే కాంగ్రెస్ పార్టీలో చేరాడని, వివిధ రకాలుగా విమర్శించిన చేశారు. ఈ నేపథ్యంలో కార్పొరేటర్ సుభాష్ నాయక్ తనపై బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ 2వ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్పొరేటర్ సుభాష్ నాయక్ మాట్లాడుతూ మధ్యతరగతి బంజారా కుటుంబంలో పుట్టిన తన కుటుంబానికి మూడు దశాబ్దాల రాజకీయ చరిత్ర ఉందని, కృషి, పట్టుదలనే ఆయుధంగా,ప్రజాసేవే లక్ష్యంగా ఆర్.ఎం.పి డాక్టర్ గా మేడిపల్లిలో తన ప్రస్థానాన్ని ప్రారంభించి, తెలంగాణ ఉద్యమంలో సుదీర్ఘకాలం స్వరాష్ట్ర సాధన కోసం కృషిచేసిన ఉద్యమ చరిత్ర ఉందని, మేడిపల్లి ప్రజల ఆశీస్సులతో ఎంపీటీసీగా కార్పొరేటర్ గా విజయం సాధించి ప్రజలకు నిజాయితీగా సేవ చేస్తున్నానని, పరిస్థితుల కనుగుణంగా,డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరానని, అంతే తప్ప ఎవరితో వ్యక్తిగత విభేదాలు లేవని పలుమార్లు సదరు నాయకులకు వివరించానని, కానీ కొందరు బి ఆర్ ఎస్ కార్పొరేటర్లు నన్ను వ్యక్తిగతం గా విమర్శించడం మంచిది కాదని,తమ సొంత రాజకీయ ప్రయోజనాల కోసం దళిత గిరిజన బిడ్డలను పావులుగా వాడుకుంటున్నారని సుభాష్ నాయక్ తెలిపారు. బి ఆర్ ఎస్ కార్పొరేటర్లు ఎన్.మధుసూదన్ రెడ్డి, దొంతిరి హరి శంకర్ రెడ్డి,బి అర్ ఎస్ నాయకుడు లేతకుల రఘుపతి రెడ్డి, తన పై చేసిన ఆరోపణలను నిరూపిస్తే నేను దేనికైనా సిద్ధమని, బిఆర్ఎస్ నాయకులు సవాల్ విసిరారు. తన ఆస్తుల పూర్తి వివరాలు మీడియా ముందు సమర్పించడానికి సిద్ధంగా ఉన్నానని, తమ స్వలాభం కోసం ఎదుటి వ్యక్తులపై విమర్శలు చేయడం మంచిది కాదని, కార్పొరేటర్లపై సుభాష్ నాయక్ మండిపడ్డారు.

### మేయర్ జక్కవెంకట్ రెడ్డి తనకు సోదర సమానుడు...

మేడిపల్లి లో తెలంగాణ ఉద్యమాన్ని నడిపించిన చరిత్ర తమదని, కార్పొరేషన్ ఎన్నికలలో మేయర్ జక్కు వెంకట్ రెడ్డికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తూ నాలుగున్నర సంవత్సరాలు కష్టనష్టాలలో తనతో ఉన్నానని, గతంలో నవరత్నాల పేరుతో మేయర్ పై అనేక అబండాలు వేసి కుట్రలు చేసినప్పుడు సైతం మేయర్ వేన్నంటే అండగా ఉన్నానని, నేటికీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అంటే అభిమానం,సోదర భావం అలాగే ఉందని, ఆయనతో ఇలాంటి వ్యక్తిగత విభేదాలు తనకు లేవని, కొందరు వ్యక్తుల చెప్పుడు మాటలతో స్వార్థ రాజకీయాల కోసం మాత్రమే నన్ను పావుగా వాడుకుంటున్నారని కార్పొరేటర్ సుభాష్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.